ప్రజాశక్తి

గురువారం 11 జనవరి 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ఉరితాళ్లే దిక్కు..!

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీల సమ్మె పట్ల రాష్ట్రప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక రిలే నిరాహారదీక్షల్లో భాగంగా బుధవారం దీక్షలను ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ఎస్మాను వ్యతిరేకిస్తూ ఉరితాళ్లతో నిరసన తెలిపారు. వెలిగండ్ల ప్రాజెక్టు నుంచి 10 మంది దీక్షల్లో కూర్చున్నారు. శిబిరానికి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ అధ్యక్షత వహించారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.శేషయ్య, ఎపిఎంఎస్‌ఆర్‌యు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, సిపిఐ(ఎంఎల్)రెడ్ స్టార్ జిల్లాకార్యదర్శి భీమవరపు సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఒంగోలు నగర అభివద్ధి కమిటీ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడారు.

సమ్మెకు విద్యార్థి సంఘాల మద్దతు

అంగన్‌వాడీల సమ్మెకు విద్యార్థి ▶ 2లో

బాలినేని భవితవ్యం..?

- ఎంపీ మాగుంటకు టిక్కెట్ లేదని తేల్చేసిన జగన్
- మూడు రోజులుగా వేచి ఉన్నా దొరకని సిఎం అపాయింట్‌మెంట్
- నిరుత్సాహంలో హైదరాబాద్‌కు వెళ్లిపోయిన 'మాజీ మంత్రి'
- టిడిపి అధినేత చంద్రబాబుతో సంప్రదింపుల్లో 'మాగుంట'



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవితవ్యంపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. మూడు రోజులుగా విజయవాడలో ఉంటే సిఎం జగన్ అపాయింట్‌మెంట్ దొరకలేదు. కనీసం విజయసాయిరెడ్డి కూడా అందుబాటులో లేననే పేరుతో కలవలేదు. దీంతో బుధవారం మధ్యాహ్నం బాలినేని తీవ్ర అసంతృప్తితో హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. అధిష్టానం ఆలోచన ఏమిటనేది కనీసం పిలిచి మాట్లాడాలి కదా? అంటూ బాలినేని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ నేత బాలినేనికి సిఎం జగన్ ఇచ్చే మర్యాద..గుర్తింపు ఇదా? అని ఆయన అనుచరులు కూడా తీవ్రంగానే రగిలిపోతున్నారు. ఇంత జరిగాక ఇంకా పార్టీలో ఉండాలా? అనే చర్చ కూడా ఆయన సన్నిహితుల మధ్య సాగుతోంది. ప్రస్తుత పరిణామాలపై వైసిపి నేతల్లోనూ ముఖ్యంగా బాలినేని అనుచరుల్లో అయోమయం నెలకొంది. అయితే బాలినేని ఎజెండాలకు మాత్రం పార్టీ నుంచి ఏదో రూపంలో స్పష్టత ఇచ్చేశారు. ఎంపీ మాగుంటకు టిక్కెట్టు లేదని తేల్చిచెప్పేశారు. ఇక బాలినేనికి ఒంగోలా? లేక గిద్దలూరులోనా? పోటీకి ఎక్కడ అవకాశం కల్పిస్తారన్నది జాబితాల్లోనే స్పష్టం కానుంది. రెండో ఎజెండా ఒంగోలులో ఇళ్ల స్థలాలకు నిధులు కూడా ప్రశ్నార్థకంగానే మారాయి. ఈ పరిణామాలతో ఇప్పుడు బాలినేని రాజకీయ భవితవ్యంపై పలు రకాలుగా చర్చలు సాగుతున్నాయి. పార్టీ వీడతారనే ఊహాగానాలకు బలం పెరిగింది. దీనిపై ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారనేదీ చూడాలి. ప్రస్తుతానికి ఆయన సిఎం జగన్ తీరు పట్ల తీవ్ర మనస్తాపంలోనే ఉన్నారు. పార్టీకి ఇంత చేసినా కనీసం మర్యాదగా పిలిచి కూడా చెప్పలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి తమ అవసరం లేదనే భావనలో ఉన్నారని బాలినేని తన సన్నిహితుల వద్ద అంటున్నారు. అధిష్టానం తీరుపై బాలినేని కుటుంబంలోనూ అసంతృప్తిగానే ఉంది. నిన్నా మొన్నటి వరకూ వేచిచూద్దామనే ఆలోచనలో ఉన్న బాలినేని కుమారుడు ప్రణీత్ కూడా తాజా పరిస్థితిని అవమానకరంగానే భావిస్తున్నారని చెబుతున్నారు. ఇంత జరిగాక అవసరమా? అనే అసహనంలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇక బాలినేని నిర్ణయం ఏమిటనేది త్వరలోనే తేలనుంది. అధిష్టానం కేటాయించిన చోటపోటీ చేయడమా? లేక తన గౌరవాన్ని కాపాడుకునేందుకు ప్రత్యామ్నాయం చూసుకోవడమా? అన్నది తేలాల్సి ఉంది. ఇక ఎంపీ ▶ 2లో



సాగర్ కాలువ చీఫ్ ఇంజినీర్‌కు అర్జీ ఇస్తున్న రైతుసంఘాల నేతలు

సాగర్ నుండి గుండ్లకమ్మకు

2 టిఎంసిల నీటిని కేటాయించాలి 3లో ▲



పట్టుబడ్డ విఆర్‌ఒ, విఆర్‌ఎ

రూ.20 వేలు తీసుకుంటూ..

ఏసీబీకి చిక్కిన విఆర్‌ఒ, విఆర్‌ఎ 3లో ▲

19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ వెల్లడి



మాట్లాడుతున్న విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలో పండుగ వాతావరణంలో ఆవిష్కరిస్తున్నట్లు రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్ చెప్పారు. 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.400 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ విగ్రహాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మక విషయమన్నారు. బుధవారం ఒంగోలులోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఆకులు తింటూ నిరసన

కొనసాగుతున్న సమగ్ర ఉద్యోగుల సమ్మె



బాపట్లలో ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న సమగ్ర ఉద్యోగులు

ప్రజాశక్తి-బాపట్ల

ఆకులు తింటూ సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం నిరసన తెలియజేశారు. బాపట్లలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం 22వ రోజుకు చేరింది. కార్యక్రమంలో రాష్ట్ర సిఆర్ పిల సంఘం అధ్యక్షులు గిరి శ్రీనివాస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు బాపట్ల జిల్లా విభాగం నాయకులు జి.రమేష్, సాయికుమార్, అశోక్, రమేష్, రాజేష్, రత్నకుమారి, సుధారాణి పాల్గొన్నారు.

పొర్లు దండాలు పెట్టి నిరసన

ఒంగోలు కలెక్టరేట్: సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమగ్ర ఉద్యోగుల కుటుంబసభ్యులు పొర్లు దండాలు పెట్టి నిరసన తెలియజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె 22వ రోజుకి చేరుకుంది. బుధవారం జరిగిన కార్యక్రమానికి జెఎసి జిల్లా అధ్యక్షులు ఎం.హరిబాబు అధ్యక్షత వహించారు. సమ్మెకు ఎ.పిటిఎఫ్ నాయకులు ఖాజావలి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బండ్లమూడి హైస్కూల్ ప్రిన్సిపాల్ కాంతారావు, జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.కళ్యాణి, నాయకులు మధు, నరసింహం, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎడ్ల పందేల ప్రారంభోత్సవంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

వచ్చే ఎన్నికల్లో

'బూచేపల్లి'ని గెలిపించాలి 8లో ▲

దర్శిలో జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన ప్రారంభం



ఫ్రీడమ్ బర్డ్స్ ప్లేస్కూల్‌లో..



శింగరాయకొండ, మలినేని లక్ష్మయ్య గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌లో..

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఒంగోలు నగరంలోని పలు విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని శ్రీగాయత్రి గ్రామర్ స్కూల్‌లో, ఫ్రీడమ్ బర్డ్స్ ప్లేస్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబరాలు చేశారు. శింగరాయకొండలోని మలినేని లక్ష్మయ్య గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో సిఐ దాచేపల్లి రంగనాథ్ మరియు ఉమా రంగనాథ్ పాల్గొన్నారు. మద్దిపాడు మండల పరిధిలోని గుండ్లాపల్లిలోని భరత్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. బాపట్లలోని వివేక ఫాస్టర్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.



ఒంగోలు, శ్రీ గాయత్రి గ్రామర్‌స్కూల్‌లో..



బాపట్ల, వివేక ఫాస్టర్ స్కూల్‌లో..



మద్దిపాడు మండల పరిధిలోని గుండ్లాపల్లిలోని భరత్ స్కూల్‌లో..

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-శింగరాయకొండ



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

'ఆడుదాం ఆంధ్ర - ఇది అందరి ఆట' కార్యక్రమంలో భాగంగా బుధవారం శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో జీమీఉల్లా, ఎంఈఓ బి.శివన్నారాయణ-1, ఎంఈఓ ఏ శ్రీనివాసులు-2 ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అయితారామయ్య శ్రేష్టి, గడ్డం వీరరాఘవయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్‌లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.

'బాలినేని' భవితవ్యం.?

(మొదటిపేజీ తరువాయి)

మాగుంట కూడా తనదారి తాను చూసుకునే పనిలోనే ఉన్నారు. చివరి నిమిషం వరకూ వైసిపిలోనే పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేశారు. సిఎం జగన్ నుంచి సానుకూల స్పందన లేదు. ఎట్టకేలకు టిక్కెట్టు ఇవ్వలేమని బాలినేనికి చెప్పారు. దీంతో మాగుంట శ్రీనివాసులరెడ్డి పార్టీ వీడేందుకు ఆలోచనలో ఉన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో నేరుగా సంప్రదింపుల్లోకి వెళ్లినట్లు సమాచారం. పార్లమెంటు సీటు కేటాయింపుపైనా ఎటువంటి అభ్యంతరాలు తెలుగుదేశం నుంచి లేవు. తనతో పాటు బాలినేని వ్యవహారాన్ని కూడా మాగుంట డీల్ చేస్తున్నారనే చర్చ సాగుతోంది. ఇంకా బాలినేనితో పాటు ఎవరైనా వస్తారా? అనేదీ చూడాల్సి ఉంది. ఇదే విషయం చంద్రబాబు కనిగిరి పర్యటనలోనూ ప్రస్తావనకు వచ్చింది. జిల్లా నేతలతో చంద్రబాబు సూత్రప్రాయంగా చెప్పినట్లు వినికిడి. అయితే బాలినేని వస్తే ఎక్కడనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఒంగోలు కాకుండా ఇతర నియోజకవర్గాల్లో ఎక్కడైనా ఇబ్బంది లేదనే భావనలో తెలుగుదేశం ఉమ్మడి ప్రకాశం నేతలు కనిపిస్తున్నారు. ఒక వేళ వైసిపి వీడి వస్తే బాలినేనికి పశ్చిమాన ఏదో నియోజకవర్గంలో ఇస్తే బాగుంటుందనే అభిప్రాయంలో సీనియర్ నేతలున్నారు. ఏదేమైనా జిల్లాలో భారీమార్పులు కేవలం వైసిపిలోనే కాకుండా తెలుగుదేశంలోనూ చోటుచేసుకునేలా ఉన్నాయి. పార్టీ వీడి వచ్చే నేతలతో ఎవరికి టిక్కెట్లు పోతాయోనన్న ఆందోళన.. కలవరం కూడా రెండు పార్టీల్లోనూ కనిపిస్తోంది.

ఉరితాళ్లే దిక్కు!

(మొదటిపేజీ తరువాయి)

సంఘాలు మద్దతు తెలియజేశాయి. పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్, విద్యార్థి జెఎసి రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.రమేష్, జిల్లా కార్యదర్శులు పి.కల్పన, టి.మహేష్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ఒంగోలు ప్రాజెక్ట్ నాయకులు కెవి సుబ్బమ్మ, ప్రశాంతి, హేమీమా, నిర్మల, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సమతా సంకల్ప ర్యాలీ

ప్రజాశక్తి-కొత్తపట్నం

ఈతముక్కలలో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.సుజాత, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ అయినటువంటి ఆళ్ళ రవీంద్రారెడ్డి, సర్పంచ్ మేడికొండ సునీత పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల మానవహారం

ప్రజాశక్తి-చీమకుర్తి

మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బుధవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇట్టా నాగయ్య, యూనియన్ పట్టణ నాయకులు పి పద్మ,పి ఏడుకొండలు,టి నరసయ్య,ఆర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రూ. 20 వేలు తీసుకుంటూ

ఎసిబికి చిక్కిన విఆర్ఒ, విఆర్ఎ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రూ.20 వేల లంచం తీసుకుంటూ విఆర్ఒ, విఆర్ఎ, మరో వ్యక్తి ఎసిబి అధికారులకు చిక్కారు. ఎసిబి డిఎస్‌పి శ్రీనివాసులు కథనం ప్రకారం... త్రిపురాంతకం మండలం రామసముద్రం గ్రామానికి చెందిన నాగిరెడ్డి అనే రైతుకు యర్రగొండపాలెం మండలం గంగపాలెం రెవెన్యూ పరిధిలోని రామచంద్రాపురం ఇలాకాలో 1.45 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయటానికి విఆర్ఒ జండావత్ కుమార్ నాయక్‌ను సంప్రదించాడు. కుమార్ నాయక్ రూ. 25 వేలు డిమాండ్ చేశాడు. రూ. 20 వేలు ఇచ్చేందుకు నాగిరెడ్డి ఒప్పదం చేసుకున్నారు. ఈ క్రమంలో రైతు నాగిరెడ్డి ఈనెల 1న ఎసిబి అధికారులను సంప్రదించారు. అందులో భాగంగా ఎసిబి అధికారులు



వివరాలు వెల్లడిస్తున్న ఎసిబి డిఎస్‌పి

నాగిరెడ్డికి రూ. 20 వేల నగదును అందజేశారు. నాగిరెడ్డి డబ్బులు ఇచ్చేందుకు కుమార్ నాయక్‌ను కలిశాడు. నగదును గురిజేపల్లి విఆర్ఎ జానీబాషాకు ఇవ్వాలని చెప్పాడు. దీంతో నాగిరెడ్డి జానీబాషాను సంప్రదించాడు. తన స్నేహితుడు చింతలచెరువు వెంకటేశ్వరరెడ్డికి ఇవ్వాలని జానీబాషా తెలిపారు. దీంతో నాగిరెడ్డి రూ. 20 వేల నగదును వెంకటేశ్వరరెడ్డికి అందజేశాడు. అదే సమయంలో ఎసిబి అధికారులు వెంకటేశ్వరరెడ్డిని అదుపులోకి తీసుకొని రూ. 20 వేలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విఆర్ఒ కుమార్ నాయక్, విఆర్ఎ జానీబాషా, డబ్బులు తీసుకున్న చింతలచెరువు వెంకటేశ్వరరెడ్డిని అరెస్టు చేశారు. నిందితులను నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు అధికారులు చెప్పారు. ఈ దాడుల్లో ఎబిసి సిఐ అపర్ణ, ఎస్ఐలు శేషు, ప్రసాద్, ఎసిబి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూదాలు నిర్వహిస్తే చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు, పేకాట తదితర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మార్కాపురం డిఎస్‌పి జి. వీరరాఘవరెడ్డి తెలిపారు. ప్రజాశక్తితో డిఎస్‌పి బుధవారం మాట్లాడారు. జూదాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎక్కడైనా జూదాలు నిర్వహిస్తే పోలీసుల దృష్టికి తీసుకు రావాలన్నారు. పేకాట, కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొంటే వారిని ఉపేక్షించేది లేదన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువత క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, షటిల్, బాల్ బ్యాడ్మింటన్ లాంటి క్రీడలు నిర్వహించు కోవచునన్నారు. ప్రశాంత వాతావరణంలో పండుగ సంబరాలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

పిసిపల్లి : సంక్రాంతి సందర్భంగా ఎవరైనా



కోడిపందాలు, పేకాట లాంటి జూదాలు నిర్వహించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ జి. కోటయ్య తెలిపారు. ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా పండగ జరుపుకోవాలలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా జూదాలు నిర్వహిస్తే సమాచారాన్ని తమకు అందించాలన్నారు.

రైలు ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - గిద్దలూరు

రైలు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన గిద్దలూరు సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో గిద్దలూరు బాయ్స్ హై స్కూల్ సమీపంలో నివాసముంటున్న పందిటి రమేష్ (25) అనే వ్యక్తి మతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సత్తా చాటిన హైదరాబాదు ఎడ్ల జత

ప్రజాశక్తి-దర్శి

జనసేన దర్శి నియోజకవర్గ నాయకుడు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహించిన ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో హైద రాబాద్‌కు చెందిన ఎస్ఎస్‌పూల్స్ అదినేత సతీష్ చౌదరికి చెందిన ఎడ్ల జత 22 క్వింటాళ్ల బండలాగుడు పోటీల్లో 2, 875 అడుగులు లాగి మొదటి బహుమతిని సాధించాయి. ఈ ఎడ్లజత ఖరీదు రెండు కోట్లు అని నిర్వాహకులు తెలిపారు.



ప్రథమ బహుమతిని సాధించిన ఎడ్లజత్త



విత్తన శుద్ధిపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

విత్తనశుద్ధిపై అవగాహన

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో మున్నంగి కోటిరెడ్డి, స్వర్ణ నారాయణరెడ్డి, ముల్లంగి సుబ్బారెడ్డి, బయరిపిరెడ్డి నారాయణరెడ్డి అనే రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మినుము, శనగ పంటలు సాగు చేశారు. బీజామతంతో విత్తన శుద్ధిచేసి అనంతరం విత్తనాలు పొలంలో ఎదబెట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌ఛార్జి మాట్లాడుతూ విత్తన శుద్ధి చేయడం వల్ల వేరు వ్యవస్థ బలపడుతుందన్నారు. తెగుళ్ల కూడా సోకవని తెలిపారు. మినుము, శనగ పంటల్లో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, కొత్తిమీర, ఆవాలు అంతర పంటలుగా సాగు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు సాధించచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు అరుణ, మాధురి, రైతులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పెద్ద దోర్నాల : క్రిస్టియన్స్ పాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడిగా బొప్పూరి ప్రభుదాస్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండల పరిధిలోని రామచంద్రకోట క్రీస్తు సంఘం ఆవరణలో దర్శనం యోహాన్, తంగిరాల యాకోబు, ఏసయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఊదర డేవిడ్, మండల అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాస్, ఉపాధ్యక్షుడిగా బరిగల దేవయ్య, కార్యదర్శిగా దర్శనం సుధీర్ బాబు, ఉప కార్యదర్శిడా జె.అబ్రహం నాయక్, కోశాధికారిగా కె.శాంతవర్ధన్, అడ్వైజర్లుగా బొప్పూరి పీటర్సన్, దొండపాటి యేసయ్య, ఆవులయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఎలకపాటి ఇమ్మానుయేల్, వై ప్రకాష్, సింగా వెంకటేశ్వర్లు, బి ప్రభుదాస్, వై ఆశీర్వాదం, మాండ్ల యోహాను, ఏసేబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

రహంతుల్లాకు పితృ వియోగం

ప్రజాశక్తి - కనిగిరి

కనిగిరి పట్టణానికి చెందిన యుటిఎఫ్ నాయకులు. ఎస్‌కె. రహంతుల్లాకు పితృవియోగం కలిగింది. రహంతుల్లా తండ్రి షేక్ మాబు (80) బుధవారం మతి చెందాడు. మాబు భౌతికాయాన్ని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర్ రెడ్డి ,సిపిఎం నాయకుడు పివి. శేషయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. రహంతుల్లా కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



నివాళులర్పిస్తున్న నాయకులు



క్షతగాత్రులను పరిశీలిస్తున్న వైద్యసిబ్బం

ఆటోను ఢీకొన్న ట్రాక్టర్

ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి- కొత్తపట్నం

ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన కొత్తపట్నం పోలీసు స్టేషన్ ఎదుట బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ సాంబశివరావు కథనం ప్రకారం... సంతనూతలపాడు మండలం మంచికలపాడు గ్రామానికి చెందిన కట్టా కోటయ్య, కట్టాపోలయ్య కట్టా నాగేంద్రమ్మ, నాగులూరి అంజమ్మ, నాగులూరి కోటయ్య, నాగులూరి నాగమ్మ, కట్టా ఈశ్వరమ్మ కొత్తపట్నంలోని తన బంధువుల వద్దకు వచ్చి తిరిగి వెళ్లన్నారు. అదేసమయంలో తాళ్లూరు మండలం గంగవరం నుంచి వేరుశనగ కాయలతో లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. దీంతో ఆటో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అందులో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్ఐ సాంబశివరావు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

టిప్పర్, తుపాను జీపు ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానిక బైపాస్ రోడ్డులోని బయోడీజిల్ బంకు ఎదుట బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... రామాయ పట్నం పోర్టుకు రాళ్ల తరలిస్తున్న టిప్పర్, మార్కాపురం వెళుతున్న తుఫాను జీపు ఢీ ఘటన స్థలం వద్ద ఢీకొన్నాయి. దీంతో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

బైకును లారీ డీ కొన్న ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన మార్టూరు సమీపంలోని రాజుగారిపాలెం రోడ్డు వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రాజుగారిపాలెం గ్రామానికి చెందిన కొండపల్లి మధుబాబు (18) స్థానిక అమరావతి మిల్లులో పనిచేస్తున్నాడు. రోజులాగే విధులు ముగించుకొని బైకుపై ఇంటికి వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి లారీ బైకును ఢీకొంది. దీంతో మధుబాబు అక్కడిక్కడే మతి చెందాడు ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

'ఎస్మా' దుర్మార్గం: సిఐటియు

30వ రోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-పర్చూరు

సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె 30వ రోజుకు చేరింది. స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీ అమలు చేయకుండా ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు రాయని వినోద్, ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, ఎం డేవిడ్, కె శ్రీనివాసరావు, బి చిన్నదాసు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

రేపల్లె: అంగన్వాడీల పట్ల ప్రభుత్వ బెదిరింపులు ఆపాలని పలువురు పేర్కొన్నారు. బుధవారం 30 ఆకారంలో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. 30వ రోజు సమ్మె సందర్భంగా రేపల్లె ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు తాలూకా ప్రాంగణంలో 30 సంఖ్య ఆకారంలో కూర్చుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, రేపల్లె ప్రాజెక్ట్ కార్యదర్శి కె వాణి మాట్లాడుతూ ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇస్తూ బెదిరిస్తోందన్నారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. షోకాజ్ నోటీసులు ఇవ్వటం ఆపాలని అన్నారు. సిఐటియూ బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల్లో రాజకీయ ప్రమేయం ఉందంటూ, ప్రతిపక్షాలు కుట్ర అంటూ ప్రకటనలు చేస్తూ పోరాటాన్ని తప్పుదోవ పట్టించి, అంగన్వాడీలను అణచిపెట్టాలని చూస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు వై మేరీమణి, నిర్మలజ్యోతి, ఎన్ కృష్ణకుమారి, జోతి, రజిని, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె 30రోజులు పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా బుధవారం భట్టిప్రోలు మండల కార్యాలయం వద్ద జరుగుతున్న శిబిరంలో అంగన్వాడీలు 30 అంకె ఆకారంలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అలాగే వేమూరులో అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి సుధాకర్, సత్యనారాయణ, నాగరాజు, బి ఆగస్టిన్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఉన్నారు.

సంతమాగులూరు: సంతమాగులూరు ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీల ధర్నా బుధవారం 30వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. తంగిరాల మాట్లాడుతూ.. అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించడం దుర్మార్గపు చర్య అన్నారు. అంగన్వాడీలకు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘంతో పాటు, ప్రజా సంఘాల మద్దతు కూడగట్టి ఈ ప్రభుత్వ దుర్మార్గమైన వైఖరికి నిరసన తెలియజేస్తామని అన్నారు. రాబోయే కాలంలో గ్రామాలలోని వ్యవసాయ కార్మికులందరినీ ఏకంచేసి అంగన్వాడీల పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మస్తాన్ బి, శ్రీదేవి, మల్లేశ్వరి, ఆదెమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.



సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకుడు గంగయ్య

యద్దనపూడి: మండల కేంద్రమైన గ్రామంలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మె బుధవారం 30వ రోజు కొనసాగింది. శిబిరం వద్దకు వచ్చిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలను పట్టించుకోకుండా ఎస్మా చట్టం ప్రయోగించడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా అంగన్వాడీలు పోరాటం సాగించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నగరం: మా జీవితాలతో ప్రభుత్వం నెల రోజుల నుంచి ఆటలు ఆడుతోందని అంగన్‌వాడీలు పేర్కొన్నారు. 30వ రోజు సమ్మె శిబిరం కొనసాగించిన అంగన్వాడీ వర్కర్లు నగరం మండల కేంద్రంలో సమ్మె శిబిరంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నినాదాలు చేస్తూ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరం మండలం అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు కె రత్నకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉందని మహిళల సమస్యల గురించి ప్రభుత్వం చులకనగా చూడటం మంచిది కాదని, మరో పక్కన మమ్మల్ని ఉద్యోగాల్లో నుంచి తొలగిస్తామని మా కుటుంబాలతో ఆటలాడుకుంటోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నగరం మండలంలోని నాయకులు ఏ నళిని, రాజ్యలక్ష్మి, శివనాగులు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

చెరుకుపల్లి: చెరుకుపల్లిలో అంగన్వాడీ కార్యకర్తలు 30వ సంఖ్య ఆకారంలో మానవహారం నిర్వహించారు. 30 రోజులు గడిచినప్పటికీ తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఎటువంటి సానుకూల చర్యలు తీసుకోకపోగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించి కార్యకర్తలను భయపెట్టి ఉద్యమాన్ని నీరు కార్చే విధంగా చూస్తోందని, తమ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఆపేది లేదని కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా 30 ఆకారంలో మానవహారం నిర్మించి నిరసన తెలిపారు.

ఇంకొల్లు రూరల్: ఇంకొల్లు అంగన్వాడీ కార్యకర్తల సమ్మె 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఇంకొల్లు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు హైమా మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలపై నిర్బంధాలు ఎన్ని విధించినా అలుపు ఎరుగని పోరాటం సాగిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్యకర్తలకు నోటీసులు ఇస్తుందని, ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని నిర్బంధాలు విధించినా డిమాండ్స్ పరిష్కారం అయ్యేవరకు తాము విధుల్లో చేరేదిలేదని తేల్చి చెప్పారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తమ రాష్ట్ర నాయకత్వాన్ని ఆహ్వానించి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. చర్చలు సఫలీకృతం అయ్యేవరకు తమ సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, ప్రాజెక్టు లీడర్లు బిక్కి సరళ, తిరుపతమ్మ, అనురాధ, శ్రీదేవి, లక్ష్మి కుమారి, సుజాత, రేవతి, దేవమ్మ, రాజ్యలక్ష్మి, పద్మ, రమాదేవి, పద్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారంచేడు: సమస్యల పరిష్కారం కోసం సమ్మెబాట పట్టిన అంగన్వాడీల ఆందోళన బుధవారంతో 30వ రోజుకు చేరింది. కారంచేడు తహాశీల్దారు కార్యాలయం వద్ద మండలంలోని అంగన్వాడీలు బుధవారం నాడు ఆందోళన నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన విరమించేది లేదని పట్టుదలతో కూర్చున్నారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని, ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వేడి సమస్యను సానుకూలంగా పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా అంగన్వాడీలు డిమాండ్ చేశారు.



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు

పశువైద్యశాలలో టీకాలు

ప్రజాశక్తి-కొల్లూరు

మండల కేంద్రమైన కొల్లూరు ప్రభుత్వ పశువైద్యశాలలో గేదెలు, ఆవులు, ఎద్దులకు 9,10 తేదీల్లో 200 వరకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశామని డాక్టర్ యశ్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పశు వైద్యాధికారి డాక్టర్ బట్టు యశ్వంత్ మాట్లాడుతూ కొల్లూరు మండలంలో పెసరలంక గ్రామంలో టీకాలు రెండు రోజులు వేస్తామని, అదేవిధంగా గాజులలంక గ్రామంలో 18,19 తేదీల్లో ఈ టీకాల కార్యక్రమం నిర్వహిస్తామని, అందరూ తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు టీకాలు వేయించాలని ఆయన కోరారు.

13 నుంచి దక్షిణ భారత క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-పర్చూరు

దక్షిణ భారత స్థాయి క్రికెట్ పోటీలు ఈ నెల 13నుంచి స్థానిక రిగ్వేద క్రికెట్ అరే నా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధి తులసి శివ నాగేశ్వరరావు తెలిపారు. విజేతలకు రూ.3 లక్షలు, రూ.2 లక్షలు, రూ.లక్ష చొప్పున ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆమంచి కృష్ణమోహన్ యూత్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

15న రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీలు

ప్రజాశక్తి-పర్చూరు

సంక్రాంతి సందర్భంగా రాష్ట్రస్థాయి డాన్స్ పోటీలు ఈ నెల 15న పర్చూరులో నిర్వహిస్తున్నట్లు నటరాజు శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో సాయంత్రం ఏడు గంటల నుంచి ఈ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.

కోనసీమ అల్లర్ల కేసులు ఎత్తివేయటం తగదు

జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ రాంజీ

ప్రజాశక్తి-రేపల్లె

కోనసీమ జిల్లాకు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును వ్యతిరేకిస్తూ గోదావరి ప్రాంతాల్లో జరిగిన అల్లర్లలో ఆనాడు పెట్టిన కేసులను ఎత్తివేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీవో 54 ఇవ్వటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని జై భీమ్‌రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దోవా రమేష్ రాంజీ అన్నారు. బుధవారం ఉదయం బాపట్ల జిల్లా రేపల్లె డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రతులను ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల నాయకులతో కలిసి దహనం చేశారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేయడంతో పాటు అహర్నిశలు పాటుబడి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

జగన్ మనసు మార్చు ప్రభువా?

సమ్మె శిబిరంలో అంగన్‌వాడీల ప్రార్థన

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

అధికారంలోకి రాకముందు అంగన్వాడీలకు పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేసేలా సీఎం జగన్ మనసు మార్చు ప్రభువా? అంటూ మార్టూరులో బుధవారం అంగన్‌వాడీలు ముక్త కంఠంతో ప్రార్థనలు నిర్వహిం చారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట నెల రోజులుగా సమ్మె చేస్తున్న తమపై ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని, కనీస వేతనం అమలయ్యేలా సీఎం చర్యలు తీసుకోవా లని ప్రార్థనలో అంగన్‌వాడీలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరావు, ఎనికపాటి రాంబాబు, నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, కుసుమ, నాగపుష్పరాణి, జ్యోతి, శాంతి, రాజేశ్వరి, అంకమ్మ పాల్గొన్నారు.



సిఎం జగన్ మనసు మార్చాలని ప్రార్థన చేస్తున్న అంగన్‌వాడీలు

ఘనంగా ఎమ్మెల్యే అనగాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ జన్మ దినోత్సవ వేడుకలు బుదవారం టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రేపల్లె నియోజకవర్గంలోని మండల నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 100 కేజీల కేక్‌ను ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కట్ చేసి అందరికీ పంచారు. నియోజకవర్గంలోని ప్రజలు భారీ స్థాయిలో ఎమ్మెల్యేని ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత చెరుకుపల్లి, నిజంపట్నం, రేపల్లె, నగరం రూరల్ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు వేలాదిగా పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. అనగానికి గజమాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. వందల సంఖ్యలో జనాలు రావడంతో కార్యాలయం కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు పట్టాభి రామా రావు, రూరల్ కన్వీనర్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జీవీ నాగేశ్వరరావు, కమతం శివ, ఎర్రగడ్డ ధర్మతేజ, తెలుగు యువత నాయకులు కొలసాని రాము, ఉప్పాల సాంబశివరావు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



రేపల్లె తరలివెళుతున్న చెరుకుపల్లి టిడిపి నాయకులు

నిజాంపట్నం: రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలను బుధవారం నిజాంపట్నంలో జడ్పిటిసి సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమక్షంలో నర్రా సుబ్బయ్య కట్ చేసి ఎమ్మెల్యే అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో బైక్ ర్యాలీగా రేపల్లెకు తరలివెళ్లి ఎమ్మెల్యే అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చెరుకుపల్లి: రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలకు చెరుకుపల్లి మండల నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ నాయకులు పూషడపు కుమారస్వామి నేతృత్వంలో అధిక సంఖ్యలో నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల వ్యాప్తంగా వచ్చిన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీగా రేపల్లె తరలివెళ్లి శాసనసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దివి రాంబాబు, ఉప్పాల సాంబశివరావు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, నాగుల పున్నారావు, మండవ తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.



రేపల్లెలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకూ ఈ ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె విషయంలో ప్రభుత్వం మొండి పట్టు వీడాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తంబి శ్రీనివాసులు, ఎస్‌డి. హుస్సేన్, యూనియన్ నాయకులు తేళ్ల విజయ, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, రంపతోటి శ్రీను, శ్రీలక్ష్మి, కొర్నెపాటి రవి తదితరులు పాల్గొన్నారు.


ఒంగోలులో కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన


కనిగిరిలో పొర్లు దండాలతో కార్మికుల నిరసన


మార్కాపురంలో భిక్షాటన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

కనిగిరి : సమ్మెలో భాగంగా మున్సిపల్ మున్సిపల్ కార్మికులు పొర్లు దండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేసి ఆప్కాస్ నుంచి మినహాయించాలని కోరారు. మున్సిపల్ కార్మికుల పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్‌కె. ఖాదర్ వలీ, చార్లెస్, మార్క్ ,గరటయ్య, దస్తగిరి,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పి.రూబెన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొంతన ఉండడం లేదని ఎద్దేవ చేశారు. పేదల పక్షపాతినంటూ చెప్పుకునే ముఖ్యమంత్రికి మున్సిపల్ కార్మికులు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించిన మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కె. సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శి గొట్టెమొరి కృష్ణ, రమణ, చెన్నకేశవులు, షేక్ రఫీద్ బాషా, తప్పట్ల శేషులు, జార్జి తదితరులు పాల్గొన్నారు.

30వ రోజు అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి- కంభం

సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ అన్వర్‌బాషా మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమస్యలు పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. జీవో నంబరును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు షేక్ ఇబ్రహీం, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గుర్రం లక్ష్మయ్య తెలిపారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. సమ్మె చేపట్టి 30 రోజులు పూర్తయిన సందర్భంగా 30 ఆకారంలో కూర్చొని నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు దగ్గుపాటి సోమయ్య, గుమ్మా బాలనాగయ్య, సిపిఐ నాయకులు అందె నాసరయ్య, షేక్ ఖాసిం, సిఐటియు నాయకులు పి.రూబెన్ అంగన్‌వాడీలకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొంటున్న అంగన్‌వాడీలకు నోటీసులు జారీ చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కనిగిరి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి.కేశవరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనఅన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య, రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర, ఐద్వా నాయకులు బషీరా, శాంత కుమారి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


కనిగిరిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నాగులుప్పలపాడు : సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 30వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జె. జయంతిబాబు, కౌలు రైతుసంఘం జిల్లాసహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్, సిఐటియు నాయకులు జి.బసవపున్నయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటసుబ్బమ్మ ,దుర్గాభవాని, అరుణ, రజనీ,కళ్యాణి, రమ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు : అంగన్‌వాడీల ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం సమంజసం కాదని సిఐటియు నాయకులు విమర్శించారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్ మాట్లాడుతూ ఎస్మా చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు శేషమ్మ, హేమలత, వెంకటరత్నం, సుశీల, శ్రీదేవి, వై.విజయ, షేక్ ఆషా పాల్గొన్నారు.


పెద్ద దోర్నాల : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సిపిఎం నాయకులు డి.సోమయ్య కోరారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, కాశీశ్వరి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. సమ్మె చేపట్టి 30 రోజులు పూర్తయిన సందర్భంగా తహశీల్దారు కార్యాలయం వద్ద 30వ నంబరు ఆకారంతో కూర్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ, ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, అంగన్‌వాడీ నాయకులు మల్లేశ్వరి, సుభాషిణి, నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సునీత, అరుణ, జయమ్మ, నాగరాజ కుమారి, సుబ్బులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు : అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు తెలిపారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఆదిలక్ష్మి, జయప్రద, రజిని, నిషా, అనురాధ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొండపి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి. మస్తాన్ మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం దుర్మార్గమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు జి.వందనం, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వెలిగండ్ల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు పెళ్లి జంటలతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మ, సోము వెంకట శ్రీలక్ష్మి, పద్మావతి, వెంకటలక్ష్మి, సలోమీ, గుజ్జుల నాగేంద్రమ్మ, సీతారాములు, జ్యోతి, భాగ్యలక్ష్మి, రమాదేవి, పెద్దక్క, రఫియా పాల్గొన్నారు.


మార్కాపురంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు


నాగులుప్పలపాడులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ, నాయకులు

జెవివి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- రాచర్ల

స్థానిక స్పందన ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన భారతీయ శాస్త్రవేత్తల 2024 సంవత్సరం క్యాలెండరు ఎంఇఒ శివ కోటేశ్వరరావు , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మండ్ల శ్రీనివాసులు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి విశ్వరూపం, గిద్దలూరు మండల అధ్యక్షుడు కొండేటి రాజా, నాయకులు బ్రహ్మానంద రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి, జెవివి రాచర్ల మండల అధ్యక్షులు వి. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి పి. సుధీర్ కుమార్ రెడ్డి, కోశాధికారి. మధుసూదన్ రెడ్డి స్థానిక పాఠశాల కరస్పాండెంట్ పి. పరమేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని డిజిపేట గ్రామంలో డిజిపేట యూత్ ఏర్పాటు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను మాజీ ఎంపిటిసి గోదాసు జయ రాములు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కువ్వారపు యాకోబు, పావలి తిరుపతయ్య, నన్నసాని మహ లక్ష్మయ్య, ఆర్ఎంపి వైద్యుడు దుద్దేల కేశవరావు, ఆవుల మహాలక్ష్మయ్య, కె.ఏసురత్నం, షేక్ అబ్దుల్ హుస్సేన్, పావలి శ్రీహరి, ఆలూరి బాలకొండయ్య, షేక్ హజరత్, నెరాటి చిన్న హుస్సేన్ పీరా, అన్నేబోయిన తిరుపతయ్య పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల దాడులు

గిద్దలూరు రూరల్ : గిద్దలూరు మండలం ముండ్లపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. విజిలెన్స్ డిఇ శ్రీనివాసులు, ఎఇ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 40 మంది విద్యుత్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 44 మందిని గుర్తించి వారికి రూ. 2,61,500 రూపాయల జరిమానా విధించినట్లు విద్యుత్ డిఇఇ వై శేషగిరిరావు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి-చీమకుర్తి

మెప్మా కార్యాలయంలో మెప్మా మహిళలకు వివిధ అంశాలపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మెప్మా జీవనోపాదుల నిపుణులు జయకుమార్ సామాజిక ఆధారిత వ్యవస్థలు,ఆర్థిక చేకూర్చునకు సహకారం, సుస్థిర జీవనోపాదులు, మార్కెట్ కల్పన, సామాజిక ఆరోగ్య వికాసం ,నవరత్నాలు, ఆసరా, సున్నా వడ్డీ, బ్యాంకు లింకేజి తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సంపత్‌కుమార్,డిఇఒ చిరంజీవి,ఆర్‌పిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన డేవిడ్ రాజు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు ఆయన కుమారుడు విజేష్ రాజ్ బుధవారం వైసిపిలో చేరారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏఐసిసి కార్యదర్శి, ఏపీ ఇన్‌ఛార్జి మాణిక్యం ఠాగూర్, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి సమక్షంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం, మార్కాపురం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జులు మెడబలిమి వెంకటేశ్వరరావు, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

మెగా డిఎస్‌సి ప్రకటించాలని ర్యాలీ

ప్రజాశక్తి-కనిగిరి

మెగా డిఎస్‌సిని ప్రకటించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. డిఎస్‌సిని ప్రకటించాలని కోరుతూ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఆర్‌డిఒ జాన్ ఇర్విన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మీగడ వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసికేశవరావు మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి రాకముందు మెగాడిఎస్‌సి నిర్వహిస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను మరచి నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లారన్నారు. ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే డిఎస్‌సి నిర్వహించకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శ్రీను, నారాయణ, వలి ,శివ ,రమణయ్య, బాలకాశయ్య, డిఎస్‌సి అభ్యర్థులు రవి ,కళ్యాణ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

హనుమంతునిపాడు మండలం దాసిరెడ్డి గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు బుధవారం టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎస్ టి ఆర్, గ్రామ అధ్యక్షుడు కాటేపల్లి చిన్న ఆవులయ్య, యూత్ నాయకుడు అంబటి అనిల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శింగరాయకొండ : శింగరాయకొండ మండలానికి పల్లవరపు మోహన్‌రావు, అతని బంధువులు కలిపి 10 కుటుంబాల వారు టిడిపిలో చేరారు.కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూనపురెడ్డి సుబ్బారావు, మించల బ్రహ్మయ్య, నక్కా బ్రహ్మేశ్వరరావు, కల్లగుంట నరసింహ, పసుపులేటి శేషారావు, వలేటి రవిశంకర్‌రెడ్డి, షేక్ యస్‌ధాని తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు : టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం పట్టణానికి చెందిన షేక్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో కోనేటి వీధికి చెందిన ముస్లిం మైనార్టీలు టిడిపిలో చేరారు. అశోక్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో షేక్ రసూల్, షేక్, అబ్దుల్ రెహమాన్, షేక్ అబ్దుల్ కలాం, షేక్ బాషా, షేక్ గఫార్, బాషా ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

భవన నిర్మాణ కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ పీరా సాహెబ్, షేక్ అన్వర్‌బాషా ఎన్నికయ్యారు. అందులో భాగంగా స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ వలి, చెవుల అంజయ్య, బోడా శ్రీశైలపతి నాయుడు, బోడా చెన్న వీరయ్య, షేక్ మస్తాన్‌వలి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, వెంకట్రావు గౌడ్ పాల్గొన్నారు,.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని బట్టుపల్లి, ముద్దపాడు గ్రామ పంచాయతీల్లో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ, ఎంపిపి, మండల స్థాయి అధికారులు, సర్పంచి, బ్యాంకు మేనేజర్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - గిద్దలూరు

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజలకు సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ, వైద్యాధికారులు భార్గవ రంగారెడ్డి, కోటగడ్డ మహబూబ్ షరీఫ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

13న షటిల్‌బాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 13న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో డబుల్ షటిల్‌బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దొడ్డ సురేష్ రెడ్డి తెలియజేశారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.7116,ద్వితీయ బహుమతిగా రూ 4,116, తతీయ బహుమతిగా రూ.3,116, నాల్గవ బహుమతిగా రూ.2,116 అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం


మాట్లాడుతున్న రత్నారెడ్డి

రైతుల భూ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతు సంఘం మండల కార్యదర్శి మారం రెడ్డి రత్నారెడ్డి తెలిపారు. స్థానిక నారాయణ స్వామి కాంప్లెక్స్‌లో రైతు సంఘం మండల కమిటీ సమావేశం ఎం. ముసలయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నారెడ్డి మాట్లాడుతూ రైతులు భూముల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు తెలిపారు. అయి నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రకృతి అనుకూలించక పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుందన్నారు. వెంటనే నష్టపరిహారం అందజేసి రైతులను ఆదు కోవాలన్నారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో షేక్ అజీద్ బాషా, పామూరి నారాయణ, పోర్ల లక్ష్మయ్య, గుడిపాటి నారాయణ, ఎస్.తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-కొండపి


మాట్లాడుతున్న మంత్రి సురేష్

విజయవాడలో ఈనెల 19న రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కోరారు. వైసిపి నాయకులతో ఒంగోలు ఎఎస్ పంక్షన్ హాలులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో విజయవాడ తరలి వెళ్లి విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ సంఘం చైర్‌పర్సన్, జడ్‌పిటిసి మారెడ్డి అరుణ వెంకటాద్రిరెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకుడు డాకా పిచ్చిరెడ్డి, గుర్రపడియ సర్పంచి ఆళ్ల శ్రీనివాసులరెడ్డి, మూగచింతల గ్రామ వైసిపి నాయకుడు బచ్చల కోటి, ముప్పవరం సచివాలయ కన్వీనర్ కొండ్రగుంటి సురేష్‌బాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అభిమానులకు సన్మానం

ప్రజాశక్తి -కనిగిరి

మన టిడిపి యాప్‌ను ఇన్ స్టాల్ చేసేలా కషి చేసి రెఫరల్ కోడ్‌తో సోషల్ మీడియాలో ప్రచార కార్యక్రమాన్ని ఉధతంగా చేసిన టీడీపీ అభిమానులను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపు దామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణంలోని 23, 24, 25, 26, 27 బూత్‌ల క్లస్టర్, యూనిట్, బూత్, ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో దోపిడీ, అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. అభివద్ధి శూన్యంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్‌వలి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, కొత్తమాసు సుబ్రమణ్యం, షేక్ వలి, తోటా మహేష్ నాయుడు, వెంకట్రావు గౌడ్, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.


పెద్దదోర్నాలలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు, అధికారులు

ఆటల పోటీలు ప్రారంభం

పజాశక్తి-సిఎస్ పురంరూరల్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం, ఆంధ్ర పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలను ఎంపిడిఒ రామచంద్రరావు, తహశీల్దారు నాగుల్ మీరా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, వైస్‌ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షుడు మేకల చిన్న తిరుపతి, సచివాలయ మండల కన్వీనర్ అధ్యక్షుడు బైరెడ్డి తిరుపతిరెడ్డి, రాగసాని పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కనిగిరి : ప్రభుత్వ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యారావు, వైసిపి నాయకుడు దాసరి మురళీకష్ణ ,క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎంపిపి గుమ్మా పద్మజ యల్లేష్, సర్పంచ్ చిత్తూరి హరిక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జగన్నాధరావు, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, వైస్ ఎంపిపి దర్శనం నాగయ్య, ఉప సర్పంచి రసూల్, ఒంటేరు రమణ, మందగిరి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, సర్పంచి రామావత్ అరుణాబాయి, ఎంఇఒ ఆంజనేయులు, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి సమావేశం

ప్రజాశక్తి-చుండూరు

మండలంలోని మోదుకూరు గ్రామంలో వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు సమక్షంలో మండలంలో నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అశోక్‌బాబు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అన్ని రాష్ట్రాల కన్నా మన రాష్ట్రాన్ని సంక్షేమంలో ముందంజలో ఉంచారన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఈ నియోజకవర్గాన్ని జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మండల కన్వీనర్ అన్నపురెడ్డి రఘురాంరెడ్డి, జడ్పిటిసి దాట్ల సౌజన్య, ఎంపీపీ జాలాది రూబెన్, చుండూరు సర్పంచ్ అప్పిరెడ్డి వలివేరు సర్పంచ్ గాదె శివ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.


చీరాలలో మున్సిపల్ కార్మికుల నిరసన


రోడ్డుపై బైఠాయించిన కార్మికులు

ప్రజాశక్తి-చీరాల

మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 16వ రోజు చేరి ఈ సందర్భంగా చీరాలలో మున్సిపల్ కార్మికులు మానవహారం నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు చీరాల పట్టణ అధ్యక్షులు ఎన్ బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా కార్మికులను రోడ్డుపై పడేసిందని అన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనంపై స్పష్టత ఇవ్వకుండా ఇప్పటివరకు ప్రభుత్వం కార్మిక సంఘాలు తోటి ఐదు దపాలు చర్చలు జరిగినా కార్మికులకు ఏ ప్రయోజనాలు నెరవేరలేదని అన్నారు. సానుకూల నిర్ణయం రాకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు ఎం రాజు, సింగయ్య, శంకర్, ఇమ్మానియేల్, కోటేశ్వరి, కుమారి, డొక్కా యోబు తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌బాబు పర్యటన


పర్యటిస్తున్న అశోక్‌బాబు

ప్రజాశక్తి-చుండూరు

వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు నియోజకవర్గంలో ఆయా మండలాల్లో వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతూ పర్యటన వేగం పెంచారు. గత పది రోజులుగా అమర్తలూరు మండలం కూచిపూడి గ్రామంలో వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించి అక్కడే నివాసం ఉంటూ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. మంగళవారం రాత్రి అద్దేపల్లి శారద కాలనీలో పల్లె నిద్ర చేపట్టగా, బుధవారం చుండూరు మండలంలో వివిధ రకాల కార్యక్రమాలు పాల్గొని అదే గ్రామంలో పల్లెనిద్రకు ఉపక్రమించారు.

మేట్లకు మూడురోజుల శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే మేట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ డివి లలితకుమారి పాల్గొని ప్రసంగించారు. ఉపాధి హామీ పథకం పనుల పట్ల మేట్లు అవగాహన కలిగి ఉండాలన్నారు. కూలీల మాస్టర్ రోల్, చేసే పని విధానం, కొలతలు మరియు ఉపాధి హామీ పథకం నిబంధనలను గురించి వారికి వివరించారు. ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో ప్రవేశపెట్టిన నిబంధనలను పూర్తిగా తెలుసుకొని దానికి అనుగుణంగా మేట్లు పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, ఏపీవో శివపార్వతి, టీఏ సుధీర్, పథకం సిబ్బంది మేట్లు ఉన్నారు.

సంతమాగులూరు మండల పరిషత్

జూనియర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ గుడిపాటి వెంకట్‌పై చర్యలు తీసుకోవాలని బుధవారం మండల సచివాలయ సిబ్బంది ఎంపీడీవో ఎన్ శివరామ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. జూనియర్ అసిస్టెంట్ తన లాగిన్‌లో పెన్షన్లను క్లియర్ చేయకుండా, రోజుల తరబడి పెండింగ్ పెడుతున్నారన్నారు. దీంతో నూతన పెన్షన్లు మంజూరు కాకపోవడంతో, పెన్షన్‌దారులకు, గ్రామ నాయకులకు సమాధానం చెప్పలేక మానసిక ఆందోళనకు గురవుతున్నామని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేగాక ఏల్చూరు గ్రామానికి చెందిన పెన్షన్ దారి జూటూరి పుల్లమ్మ మూడు నెలల క్రితం కురిచేడు మండలం ఆవులమంద గ్రామంలో నివసిస్తోంది. ఆమె పెన్షన్‌ను బదిలీ చేయాలని ఏల్చూరు-2 సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్ మస్తాన్‌వలి తెలియజేసినా గాని జూనియర్ అసిస్టెంట్ పెండింగ్ పెడుతూ వచ్చాడన్నారు. దీంతో వెల్ఫేర్ అసిస్టెంట్ మస్తాన్‌వలి ఈ నెల ఆరో తేదీన తన మోటార్ సైకిల్‌పై ఆవులమంద గ్రామానికి వెళ్లి జూటూరి పుల్లమ్మకు పెన్షన్ ఇచ్చి తిరిగి బైకుపై ఏల్చూరు వస్తుండగా కామేపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్నారు. మస్తాన్‌వలి భార్యకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ ప్రక్రియను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సొంత గ్రామంలోనే మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. కానీ అందుకు భిన్నంగా మండల పరిషత్ కార్యాలయంలో ముడుపులు చెల్లించందే పనులు జరగడం లేదన్నారు. పనులకు ఆటంకం కలగకుండా చూస్తానని ఎంపీడీవో వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ యూనియన్ నాయకులు బత్తుల నరేష్, కాసిం సైదా, వై చిన్నపరెడ్డి, పిఎస్ వెంకటేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అద్దంకి ఇన్‌ఛార్జి పానెం హనిమిరెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన యువత ఆటల పోటీల్లో వారి నైపుణ్యం ప్రపొందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని, యువత చదువుతోపాటు ఆటలు కూడా ఆడితే మానసికంగా, శారీరకంగా దృఢంగా అవుతారని, ఆటల పోటీలలో మంచి నైపుణ్యం ప్రదర్శించిన వారికి స్పోర్ట్స్ కోటాలో అనేక ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల ఆటగాళ్ల పలు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో బ్రహ్మయ్య, ఎమ్మార్వో రవిబాబు, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, మండల వైస్ ఎంపీపీ ఇప్పల వెంకటసుబ్బారెడ్డి, కట్ట సుధాకర్, మండల నాయకులు పాల్గొన్నారు.


భట్టిప్రోలులో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ తదితరులు


బల్లికురవలో జరిగిన సభలో మాట్లాడుతున్న నాయకులు

భట్టిప్రోలు: ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన 'ఆడదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల స్థాయి క్రీడ పోటీలు ప్రారంభమయ్యాయి. భట్టిప్రోలు టీమ్ రావు ఉన్నత పాఠశాల ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సురేపల్లి విపిఅండ్‌జిఎస్‌ఎం ఉన్నత పాఠశాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, ఆయా గ్రామ సర్పంచులు ధారా రవికిరణ్‌మయి, మాచర్ల కోటేశ్వరరావు, మోర్ల విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్, తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు, హేమ సుందర్‌రావు, మోర్ల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.


చుండూరులో...

చుండూరు: చుండూరు అంబేద్కర్ నగర్ గ్రామంలోని గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన 'ఆడదాం ఆంధ్ర' రెండో లెవెల్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలో చుండూరు అంబేద్కర్ నగర్ మున్నంగావారిపాలెం వారు పాల్గొన్నారు. ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్ నిర్వహించారు. కబడ్డీ అంబేద్కర్ నగర్ వారు గెలవడం మరో లెవల్‌కు వెళ్లారు. వాలీబాల్ చుండూరు వారు గెలిచి మరో లెవల్‌కు వెళ్లారు. తదుపరి మండల స్థాయిలో నిర్వహిస్తారు.

ఇంకొల్లు రూరల్: ఇంకొలు మండల స్థాయిలో ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలు ఇంకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు ఐదు రోజులు పాటు జరుగుతాయని మండల అభివృద్ధి అధికారి ఆర్‌ఎం రాజ్యలక్ష్మి తెలియజేశారు. పోటీలను రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న ఆనందబాబు

టిడిపి నాయకురాలు మృతికి నివాళి

ప్రజాశక్తి-వేమూరు

వేమూరు నియోజకవర్గం జంపని గ్రామానికి చెందిన నన్నే పాగా విక్టర్ కుమార్తె అనూష(25) అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అలాగే చుండూరు మండలం పెద్దగాదెలవరు, గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మామిళ్లపల్లి వెంకట్రావు తల్లి వెంకటసుబ్బమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి ఆనందబాబు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేమూరు చుండూరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేడు ఐలవరంలో భవనాల ప్రారంభోత్సవం


ఐలవరం సచివాలయం-1 భవనం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం-1 మరియు వెల్నెస్ సెంటర్లను గురువారం ప్రారంభిస్తున్నట్లు గ్రామసర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే గత కొన్ని నెలల క్రితం సచివాలయం టు భవనాన్ని పూర్తిచేసి ప్రారంభించడమే కాక కార్యకలాపాలు కూడా కొనసాగిస్తున్నామని దీనిని కూడా పూర్తిచేసి ప్రజలకు నేటి నుంచి అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో రెండు సచివాలయ భవనాలు, ఒక వెల్నెస్ సెంటర్ పూర్తి చేసుకోగా రైతు భరోసా కేంద్రం పనులు జరుగుతున్నాయని, త్వరలో దీనిని కూడా పూర్తిచేసి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున, వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు, ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి ఉదయభాస్కరి, పలువురు నాయకులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.


ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఆందోళన చేస్తున్న దళితులు

మేదరమెట్ల ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

- పోలీస్‌స్టేషన్ ఎదుట ప్లకార్డులతో దళితుల ఆందోళన

ప్రజాశక్తి-మేదరమెట్ల

బియ్యం స్మగ్లర్‌లకు గొడుగు పడుతూ దళిత యువకుడు కాకుమాను రవిపై రౌడీ షీట్ పెడతానన్న మేదరమెట్ల ఎస్ఐ నాగశివారెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చెయ్యాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ముందు మేదరమెట్ల ఎస్ఐ నాగశివారెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చెయ్యాలని, విధుల నుంచి సస్పెండ్ చెయ్యాలని దళితులు ప్ల కార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగలరావు మాట్లాడుతూ నాగులుప్పలపాడు మండలం తక్కెల్లపాడు గ్రామం నుంచి పేద ప్రజల బియ్యం స్మగ్లింగ్ చేస్తున్న లారీని ఆపినందుకు కాకుమాను రవి అనే వైసిపి నాయకుడిపై దాడి జరిగిందన్నారు.



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఓటర్ల దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తాం..

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఓటర్ల జాబితాలో నమోదు కోసం వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలోజిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకట రమణ, బిఎస్పీ ప్రతినిధి కె.కోటేశ్వరరావు, నరసింహారావు, ఐఎంసి డి.రవి, సిపిఐ ఎం ప్రతినిధి ఎస్.కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి షేక్ మహమ్మద్ గౌస్ బాషా, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఐ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ జన్మదిన వేడుకలు

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా పుట్టినరోజు సందర్భంగా ఆయన కలెక్టర్ ఛాంబర్‌లో అధికారులు ఏర్పాటుచేసిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డీఆర్వో పి వెంకటరమణ, బాపట్ల ఆర్డీవో జి.రవీందర్, రేపల్లె ఆర్డీవో హేలాషారోన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కష్ణకాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో 'బూచేపల్లి'ని గెలిపించాలి

- మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున - జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బూచేపల్లిని గెలిపించాలని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం పొదిలి రోడ్డులోని బూచేపల్లి నివాసం వద్ద జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కూడా జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు దర్శిలో వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని గెలుపించుకుంటే వచ్చే 20 ఏళ్ల మీకు సేవలు అందిస్తారని అన్నారు. ముందుగా జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి ప్రసంగించారు. న్యూకేటగిరిలో మొత్తం 17 జతలు పాల్గొన్నాయి. గురువారం సీనియర్ సైజు విభాగంలో 20 క్వింటాళ్ల బండలాగుడు ప్రదర్శన జరుగుతుందని బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళపాటి సుధారాణి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, ఎస్‌కే భాషా, ఆవుల జ్యోతి, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, పోశం మధు సూదన్‌రెడ్డి, రామిరెడ్డి, మోషే, కోటయ్య, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కేవీ రెడ్డి, సద్ది పుల్లారెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



ఒంగోలు ఎడ్లతో మంత్రులు నాగార్జున, సురేష్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి



బహుమతులు అందజేస్తున్న మంత్రులు

జగన్‌మోహన్‌రెడ్డి గద్దె దిగాలి..

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-బాపట్ల

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయని జగన్మోహన్‌రెడ్డి గద్దె దిగాలని అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాపట్లలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 30వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా చేపట్టిన దీక్షలు కొనసాగాయి. దీక్షలో సంతమాగులూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీలు కె.సునీత, ఎం.ప్రేమలత, ఎం.రజిని, ఎస్.ఎస్తేరు, జయమ్మ కూర్చున్నారు. సమ్మెకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ సంఘీభావం తెలిపి.. మాట్లాడారు. సమ్మెకు సిఐటియు సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై.భాస్కరరావు, తిరుమలరెడ్డి, శరత్, సామేలు సంఘీభావం తెలిపారు. సమ్మెలో బాపట్ల నియోజకవర్గ అంగన్వాడీ సంఘం అధ్యక్షురాలు శైలశ్రీ, సీతామహాలక్ష్మి, గీత, హేమమాలిని, లత, శ్రీలత పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీ మృతికి ప్రభుత్వానిదే బాధ్యత: వ్యకాస

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ప్రభుత్వం అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా చట్టాన్ని తీసుకొచ్చి భయభ్రాంతులకు గురిచేయటం వల్లే తీవ్ర ఒత్తిడికి గురై.. అంగన్‌వాడీ ఆయా మృతిచెందిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు విమర్శించారు. ఆయా మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. బల్లికురవ పంచాయతీ శివారు గ్రామమైన కొండాయపాలెంలో అంగన్‌వాడీ సెంటర్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్న కొణిదెల అంజమ్మ(52) బల్లికురవలో సమ్మెలో భాగంగా మంగళవారం దీక్షలో ఉన్న సమయంలో అధిక బీపీతో స్పృహ తప్పి పడిపోయిందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె బుధవారం మృతిచెందిందని తెలిపారు. కొండయపాలెంలో అంజమ్మ మృతదేహానికి బుధవారం పూలమాల వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల మాట్లాడుతూ అంజమ్మ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-బాపట్ల

జాతీయ పొగాకు నియంత్రణ చట్టం కఠినంగా అమలు చేయాలని రాష్ట్ర పొగాకు నియంత్రణ లీగల్ అడ్వయిజర్ పి.శివశంకర్ అధికారులకు సూచించారు. బుధవారం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్. విజయమ్మ ఆధ్వర్యంలో పొగాకు పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై బాపట్ల పట్టణంలో ఎన్ ఫోర్స్ మెంట్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో డిఐఓ వెంకటేశ్వర్లు, ఎన్‌సిడిపిఓ సౌజన్య, మండల విద్యాశాఖ అధికారి నిరంజన్ పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ..

ప్రజాశక్తి-కంభం

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కాటమల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు ఆవిష్కరించారు.

న్యాయవాదుల రిలే దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన భూమి హక్కుల యాజమాన్య చట్టం జీ.ఓ.నెం. 512ను రద్దు పరచాలని బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక పాతబస్టాండ్ వద్ద బుధవారం ప్రారంభమైన రిలే నిరాహారదీక్షలలో సీనియర్ న్యాయవాదులు పులిపాక రఘురామ్, జడ్. భాషా, దేవరపల్లి ఫిలిప్, బెజ్జం వెంకటేశ్వర్లు, నల్లమోతు సుబ్బారావు, ఈసారి గోపీక్రిష్ణ, బండి రామ్మూర్తి పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే అభ్యర్థిగా కోన'

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతే అని వైసీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లారామయ్య అన్నారు. బుధవారం బాపట్ల వైసీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చల్లారామయ్య మాట్లాడారు. అన్ని వర్గాల నాయకులను కలుపుకుంటూ ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతిని విమర్శించటాన్ని ఖండించారు. కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, ఆకురాతి విష్ణుమూర్తి, వియ్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రజలకు విస్తత అవగాహన కల్పించడంతోపాటు ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఇది విస్తరించకుండా పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన అధ్యక్షతన సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో సమావేశం జరిగింది. జిల్లా టిబి, కుష్ఠు, ఎయిడ్స్ వ్యాధి నివారణ అధికారి డి.సురేష్ కుమార్ మాట్లాడారు. జన్యుపరంగా ఈ వ్యాధి వస్తుందన్నారు. లక్షణాలు ఏవీ లేని సికిల్ సెల్ క్యారియర్ (బాధితుడు) మరో సికిల్ సెల్ క్యారియర్లను (బాధితురాలిని) వివాహమాడితే సంతానానికి వస్తుందని తెలిపారు. జిల్లాలో ముందస్తుగా గిరిజనులు, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో 14,623 మందికి రక్తపరీక్షలు చేయడానికి జిల్లాకు 12,613 కిట్లు వచ్చాయన్నారు.

కిమ్స్‌లో గుండెకు అత్యాధునిక వైద్యం



మాట్లాడుతున్న సిఒఒ అంకిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు

కిమ్స్‌లో వైద్యులు గుండె వ్యాధికి అత్యాధునిక వైద్యం అందించారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంకిరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. ఒంగోలు, కేశవరాజుపేటకు చెందిన పొట్టూరి నాగరాజు గుండెకు సంబంధించిన సమస్యతో కిమ్స్‌కు వచ్చాడు. కార్డియోథొరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ డాక్టర్ పొన్నపాటి లక్ష్మణ్‌రెడ్డిని సంప్రదించారు. ఆయన అన్ని పరీక్షలు చేసి.. పేషెంట్‌కు ఎడమ వైపు కవాటాన్ని మార్చాలని, కుడివైపు కవాటానికి రిపేరు చేయాలని, గుండె రక్తనాళానికి బైపాస్ సర్జరీ చేయాలని నాగరాజు కుటుంబసభ్యులకు తెలియజేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా డిసెంబర్ 18న ఈ వైద్య చికిత్స చేశారు. పేషెంట్ త్వరగా కోలుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఈ వివరాలను మీడియాకు వివరించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీహరిరెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్‌కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు అండగా ఆర్థిక సాయం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉద్యమాలకు అండగా మేము ఉంటామని శింగరాయకొండ మండలంలోని ఉపాధ్యాయులు బుధవారం నాడు ఒంగోలు, టంగుటూరులో సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు, అంగన్వాడీ వర్కర్స్‌కు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ 15 వేల రూపాయలు వరకు ఉద్యమాలు చేస్తున్న వారికి ఎంఈఓ బి శివన్నారాయణ ఆవుల శ్రీనివాసరావు ద్వారా అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జై.కేశవరాజు, కొల్లూరు వెంకయ్య, ఎస్‌టియు నాయకులు శ్రీనివాసరావు, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నాయకులు అగ్రెబోయిన రాంబాబు, బ్రహ్మయ్య, కె.వంశీశ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నుండి గుండ్లకమ్మకు

2 టిఎంసిల నీటిని కేటాయించాలి

సాగర్ కాలువ చీఫ్ ఇంజినీర్‌ను కలిసిన రైతుసంఘాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సాగర్ ప్రాజెక్టు నుంచి గుండ్లకమ్మ ప్రాజెక్టుకు 2 టిఎంసిల నీటిని విడుదల చేయాలని రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు కోరారు. బుధవారం ఒంగోలుకు వచ్చిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు మురళీనాథ్‌రెడ్డిని కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. తొలుత నాగులుప్పలపాడు నుంచి 200 మంది రైతులు బైకులపై ర్యాలీగా ఒంగోలులోని గుండ్లకమ్మ ప్రాజెక్టు కార్యాలయం వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరును కలిసి సాగర్‌ను నుంచి గుండకమ్మ ప్రాజెక్టుకు 2టిఎంసిల నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని కోరారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలో మిర్చి, పొగాకు, వరి తదితర పంటలు సుమారు 10 వేల ఎకరాల్లో సాగు చేసినట్లు తెలిపారు. ఎకరానికి రూ.2 లక్షల వరకూ పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. ఆ పంటలకు ఒక్కతడి నీరు అందిస్తేనే చేతికి వచ్చే పరిస్థితి ఉందన్నారు. లేకుంటే రైతుల పెట్టుబడి రూపాయి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె..జయంతిబాబు, పమిడి వెంకట్రావు, కౌలురైతు సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె. మాబు, వి.బాలకోటయ్య, టి శ్రీకాంత్, రైతు సంఘం మండల కార్యదర్శి మారెళ్ళ వెంకట్రావు పాల్గొన్నారు.